# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 23 - సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 53 | పేజీలు 06 | వెల : 6/-





## సీఎం రిలీఫ్ ఫండ్

# మాయం

### ఆస్పత్రిపై అధికారులు చర్యలు తీసుకునేనా?

**ఉచిత క్యాంపుల పేరుతో అమాయక ప్రజలకు గాలం**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

సీఎంఆర్ఎఫ్ పేరిట పేదల వైద్య కోసం అందాల్సిన చెక్కులను ట్రీట్మెంట్ చేయకుండానే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఓ హాస్పటల్ నిర్వాహకుడు,ప్రముఖ దినపత్రిక విలేఖరిగా పని చేస్తూ కొంతమంది వ్యక్తులతో కుమ్మక్కై ప్రభుత్వ సొమ్మును లక్షల్లో కాజేసినట్లు బయటపడ్డ విషయం తెలిసిందే.వివరాల్లోకి వెళ్తే బోనకల్ మండల కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న మేఘ శ్రీ హాస్పిటల్ ఇటీవలే పేదలకు అందాల్సిన చెక్కులను ట్రీట్మెంట్ చేయకుండానే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాజేసినట్లు సిఐడి అధికారులు తమ దర్యాప్తులో వెల్లడించడం జరిగింది.ఆగస్టు 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాజేసిన ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క లిస్టును కూడా సిఐడి విడుదల చేయడం కూడా జరిగింది,అందులో మండల కేంద్రంలో ఖమ్మం సెంటర్లో నడపబడుచున్న మేఘశ్రీ హాస్పిటల్ పై కూడా కేసు నమోదు చేసినట్లు సిఐడి అధికారులు తెలపడం జరిగింది.సిఐడి అధికారులు కేసు నమోదు చేసి సుమారు నెలరోజులు గడుస్తున్న జిల్లా వైద్యాధికారులు మేఘశ్రీ హాస్పిటల్ పై చర్యలు తీసుకోకపోవడంపై మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా ఉచిత క్యాంపుల పేరుతో అమాయక ప్రజలకు గాలం వేస్తూ ఉచిత టెస్టు పేరుతో మళ్లీ హాస్పిటల్ కి రావాలంటు పిలిపిస్తూ వారి వద్ద నుంచి వేలకు వేలు ఫీజులు దండుకుంటున్నట్లు వైద్యం కోసం వచ్చేవారు వాపోతున్నారు.

మిగతా 6లో..

# ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

**ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు**

**సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి**

**ఎమ్మెల్యేలు అవినీతికి దూరంగా ఉండాలి**

**కష్టపడి పనిచేసిన వారికి తప్పక అవకాశాలు : రేవంత్**

**మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించిన సీఎల్పీ**

**పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తా : మహేశ్**

**సీఎల్పీ భేటీకి పలువురు ఫిరాయింపు ఎమ్మెల్యేలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో త్వరలో ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకురాబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబానికీ ఈ కార్డును ఇస్తామని, దీని ద్వారానే రేషన్, ఆరోగ్యశ్రీ, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాల లబ్ధిని ఆయా కుటుంబాలకు అందజేస్తామని పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డును ఇస్తామని చెప్పారు. ఇక అధికార పార్టీ శాసనసభ్యులుగా బాధ్యతతో మెలగాలని, అవినీతికి దూరంగా ఉండాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల బదిలీలు, ఇతర విషయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకోవడంతో వారిని ప్రజలు ఓడించారని తెలిపారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు సచివాలయానికి గుంపులు గుంపులుగా రావద్దని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని సూచించారు. అప్పుడే వారు మరోసారి గెలిపిస్తారన్నారు. ఆదివారం టీపీసీసీ



నూతన అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించేందుకు కాంగ్రెస్ శాసనసభాపక్షం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఓ హెూటల్‌లో సమావేశమయింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీ, ఇన్‌చార్జి కార్యదర్శులు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. తొలుత కొత్తగా టీపీసీసీ చీఫ్ మహేష కుమార్‌గౌడ్‌ను సీఎల్పీ సన్మానించింది. ఆ తర్వాత ఆయనను నియమించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.

### సమన్వయంతో ముందుకుసాగాలి..

టీపీసీసీ చీఫ్‌కు సన్మానం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీని ఓడించాల్సిన చారిత్రక అవసరం ఉన్న సమయంలో టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌గౌడ్ బాధ్యతలు చేపట్టారన్నారు. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ నాయకత్వం ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన 36 మందికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చామని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసినందునే వారికి పదవులు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా అవకాశాలు వస్తాయన్నారు. డీసీసీ అధ్యక్ష పదవులను కూడా ప్రజల్లో ఉన్న నాయకులకే

మిగతా 6లో..

# మార్క్సిస్ట్ నేతకు శ్రీలంక పగ్గాలు



న్యూఢిల్లీ : మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకె శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో విజేత అని దేశ ఎన్నికల కమిషన్ ఆదివారం ప్రకటించింది. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా రెండవ రౌండ్ వోట్ల లెక్కింపు జరిపిన తరువాత కమిషన్ ఈ ప్రకటన చేసింది. మార్క్సిస్ట్ జనతా విముక్తి పెరమున (జెవిపి)కి చెందిన నేషనల్ పీపుల్స్ పవర్ (పిపిపి) అభ్యర్థి దిసనాయకె (56) తన సమీప ప్రత్యర్థి సమగి జన బలవెగాయ (ఎస్‌జెబి)కి సాజిత్ ప్రేమదాసను ఓడించారు. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె వోటు జాబితాలో మొదటి రెండు స్థానాల్లో లేకపోవడంతో మొదటి రౌండ్‌లో నుంచే నిష్క్రమించారు. కాగా, దిసనాయకె సోమవారం ప్రమాణ స్వీకారం చేస్తారని ఎన్‌పిపి తెలియజేసింది. ఆయన శ్రీలంకకు తొమ్మిదవ అధ్యక్షుడు. శ్రీలంక చరిత్రలో ప్రప్రథమంగా అధ్యక్ష ఎన్నిక ఆదివారం రెండవ రౌండ్ గణనకు వెళ్లింది. విజేతగా ప్రకటించడానికి కావలసిన 50 శాతం పైగా వోట్లు శనివారం ఎన్నికలో ఏ అభ్యర్థికీ రాకపోవడం వల్ల ఎన్నికల కమిషన్ రెండవ రౌండ్ లెక్కింపును ఆదేశించింది. శ్రీలంకలో ఏ ఎన్నికలూ రెండవ రౌండ్ లెక్కింపు వరకు వెళ్లలేదు. ఎందుకంటే మొదటి ప్రాధాన్య వోట్ల ఆధారంగానే అభ్యర్థులు స్పష్టమైన విజేతలుగా ఆవిర్భవించారు.

# మరో అరుదైన విశిష్ట గౌరవం

**156 చిత్రాలు.. 537 పాటలు.. 24 వేల స్టెప్పులతో**

**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో మెగాస్టార్ చిరంజీవి చోటు**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అత్యద్భుతమైన డాన్స్ మూమెంట్స్‌కి పెట్టింది పేరు మెగాస్టార్ చిరంజీవి. పాటల్లో ఆయన వేసే స్టెప్పులకు ప్రేక్షకులు, అభిమానులే కాదు ఏకంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కూడా ఫిదా అయిపోయింది. 156 చిత్రాలు..537 పాటలు..24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను అలరించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చిరంజీవి చోటు సొంతం చేసుకుని, మరో అరుదైన విశిష్ట గౌరవాన్ని దక్కించుకున్నారు. చిరంజీవికి గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రకటించే కార్యక్రమం హైదరాబాద్‌లో ఆత్మీయుల సమక్షంలో వైభవంగా జరిగింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమీర్‌ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తరఫున రిచర్డ్ స్టెన్నింగ్ పాల్గొని, మెగాస్టార్‌కి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. ఇదే వేడుకలో ఆమీర్‌ఖాన్‌కి కానుకగా స్పెషల్ బ్రాండెడ్ పెన్‌ని చిరంజీవి బహూకరించారు.

# బిఆఎస్ హయాంలోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి



2లో..

# 'అమృత్'లో అక్రమాలు లేవని తేలితే రాజకీయ సన్యాసం

**రేవంత్ పదవి ఊడగొట్టేందుకు మంత్రి పొంగులేటి యత్నం**

**దమ్ముంటే దర్యాప్తు జరిపించాలి..**

**సీజే దగ్గరకు వెళదాం రా**

**ఇష్టం లేదంటే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వద్దకైనా వెళ్దాం**

**ఈ వ్యవహారంలో సీఎం పదవి పోతుంది..**

**బీ రెడీ**

**సింగరేణి కార్మికులకు బోనస్ కాదు.. బోగస్ కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"అమృత్ టెండర్ల విషయంలో తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని ఒక మంత్రి అన్నారు. ఆ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. దమ్ముంటే దీనిపై విచారణ జరిపించాలి. ఎలాంటి అక్రమాలూ జరగలేదని విచారణలో తేలితే రాజీనామా కాదు.. నేను రాజకీయ సన్యాసం చేస్తా" అని



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మంత్రి పొంగులేటిని ఉద్దేశించి అన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం పదవిని ఊడగొట్టే ప్రయత్నంలో భాగంగానే పొంగులేటి తనకు సవాల్ విసిరారని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. దమ్ముంటే దీనిపై దర్యాప్తు జరిపించాలని పొంగులేటిని డిమాండ్ చేశారు. "ఈ టెండర్లకు సంబంధించిన పత్రాలతో హైకోర్టు సీజే వద్దకు ఇద్దరం వెళదాం. అది ఇష్టం లేదంటే ఢిల్లీ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వద్దకైనా వెళదాం. అప్పుడు వాస్తవాలు బయటపడతాయి. సీఎం, మంత్రులు రాజీనామా చేయాల్సి వస్తుంది" అన్నారు. తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకోవడం ఖాయమని.. ఆయన దీనికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. "సూదిని సృజన్ రెడ్డి సీఎం రేవంత్ భార్యకు స్వయానా సోదరుడు. భార్య సోదరుడు బావమరిది కాక ఏమవుతారు. అవినీతి టెండర్ల కోసం సొంత బావమరిదితో సం బంధం లేదని చెప్తారా?" అని మండిపడ్డారు. "కేవలం రూ.2 కోట్ల లాభం ఉన్న బావమరిది కంపెనీకి రూ.1000 కోట్ల కాంట్రాక్టు ఇచ్చి అవినీతి జరగడం లేదంటే ఎవరైనా నమ్ముతారా?" అని నిలదీశారు. ఇప్పటికైనా తప్పును ఒప్పుకొని టెండర్లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేదంటే, గతంలో సోనియాగాంధీ పద వి, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌చవాన్, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప పదవి పోయినట్లే రేవంత్ పదవి కూడా పోతుందని హెచ్చరించారు. ఇక.. సింగరేణి కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది దసరా బోనస్ కాదు.. బోగస్ అని దుయ్యబట్టారు. రూ.4,700 కోట్లు లాభాలు వచ్చాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పి న ప్రకారం సింగరేణి లాభాల్లో 33% వాటా ఇస్తే ఒక్కో కార్మికునికి రూ.3.70 లక్షలు పంచాల్సి ఉంటుందని.. కానీ, రూ.1.9 లక్షలు బోనస్‌గా ప్రకటించడమంటే.. లాభంలో ఇస్తున్న వాటా 16.2 శాతమేనని.. ఒక్కో కార్మికునికీ

మిగతా 6లో..

TIMES OF VARTHA (23-09-2024)_times of varha main (13-2).qxd 9/23/2024 5:06 AM Page 2



## వ్యాసరచనలో స్టేట్ ఫస్ట్ శ్రీ ఆదర్శ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి సాధించిన నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ విద్యార్థి నవనీత్. త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్లో పదో తరగతి చదువుతున్న జక్కుల నవనీత్ రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించాడు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పాఠశాల విద్యార్థుల లో సృజనాత్మకతను వెలుగు తీయడం కోసం వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించినారు. రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో శనివారం చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ముచ్చింతాల్ లో జరిగిన పోటీల్లో 380 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో నవనీత్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం గర్వకారణం. ఈ సందర్భంగా శనివారం రాత్రి ముచ్చింతాల్ చిన్న జీయర్ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదగా నవనీత్ ఈ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా నవనీత్ కు ప్రశంసా పత్రంతో పాటు 13వేల నగదు బహుమతిని చిన్న జీయర్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర బాధ్యుడు యాదగిరి శేఖర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ట్రస్మా రాష్ట్ర స్థాయి బాధ్యులు పాల్గొన్నారు.

# ఉజ్వలభవిష్యత్తుకై అవగాహన సదస్సు

### విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి సఫలీకృతం కావాలి : నారాయణ విద్యాసంస్థలు...

### విద్యార్థులు వేసే ప్రతి అడుగు ఒక్కో మెట్టు పైకి వెళ్లే విధంగా ఉండాలి...

### విద్యార్థిని, విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

### నారాయణ స్కూల్స్ సీవో విజయ్ టెక్కి...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



విద్యార్థినీ విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడే చదివితే ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నారాయణ స్కూల్స్ విజయ్ టెక్కి అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎలా స్థిరపడాలి అని సతమతమవుతూ, సందిగ్ధంలో జీవిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు, కూకట్ పల్లి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం, కూకట్ పల్లి జోన్ ఏజీఎం వేణు గోపాల్ రావు ఆధ్వర్యంలో ఒక అవగాహన సదస్సును ఆదివారం కెపిహెచ్బి లోని వైష్ణవి గ్రాండ్ లో నిర్వహించారు. ఈ సదస్సు కి విజయ్ టెక్కి ( హెచ్ఓడి, నారాయణ స్కూల్స్ సి ఓ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్య ప్రణాళిక ఎలా ఉండాలి? 10వ తరగతి తర్వాత ఎలాంటి విద్యను అభ్యసించాలి? ఎక్కువ అవకాశాలు ఏ విభాగంలో ఉంటాయి? ఏది సులభం, ఏది కష్టతరం? జీవితంలో ఎప్పుడు ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి, సఫలీకృతం అవ్వగలము అనే అంశాల గురించి చాలా స్పష్టంగా వివరించారు. అనంతరం ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ, "విద్యార్థుల జీవన ప్రగతి కి వారి అభిరుచులు తోడైతే జీవితం సుఖమయం" అవుతుందన్నారు. "ఉన్నత విలువలతో కూడిన విజ్ఞానవంతమైన సమాజం" కావాలంటే విద్యార్థులు వేసే ప్రతి అడుగు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. తల్లిదండ్రుల విద్యార్థుల సందేహాలకు మరియు ప్రశ్నలకు పాఠశాల ప్రధాన అధ్యాపక బృందం స్పష్టతను, సమాధానాలను అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్స్ యు. శ్రీనివాస రావు, సరిత, ప్రిన్సిపల్స్ సుహాసిని, శోభ, విజయ సారథి, రీజినల్ ఇంచార్జీలు, ఏఓలు, సాఫ్ట్ స్కిల్స్ బృందం, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష, బీసీ కుల సంఘాల రాష్ట్ర సదస్సులో బాశెట్టి నర్సింగ్ రావు, తెల్ల హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఖైరతాబాద్ అశోక్ హోటల్లో ఆదివారం రోజు జరిగిన అఖిల పక్ష కుల సంఘాల రాష్ట్ర సదస్సు కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు టైగర్ ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్సీలు మధుసూదనా చారి, తీన్మార్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు, వక్తలు మాట్లాడుతూ బీసీ కులాల రాష్ట్ర సదస్సు ముఖ్య ఉద్దేశం బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% రిజర్వేషన్లు కల్పించాలి, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ లను జనాభా ప్రకారం పెంచాలి, కులగణన జరపాలని, ఇతర బి.సి డిమాండ్లను పూర్తి చేయాలని, బీసీ ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్తేనే విజయం సాధ్యమని, మన ఓటు మనకె వేసుకొని రాజాధికారాన్ని సాధించుకునే దిశగా ముందుకు వెళ్లాలని, తెలంగాణ రాష్ట్రనీకి చివరి ఓసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, 2028 లో బీసీ ముఖ్యమంత్రి అయితాడు అని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ వికాస సమితి, బీసీ జర్నలిస్టు ఫోరం తెల్ల హరికృష్ణ అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ వికాస్ సమితి, రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, సత్యనారాయణ, గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, నీల వెంకటేష్, ఉదయ్, నిఖిల్ పటేల్, రమాదేవి, కరుణశ్రీ, కోటేశ్వరి, బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, మహిళా సంఘ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిమజ్జనం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన 15 రోజులు గణనాధునికి పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం గణనాధుని నిమజ్జనం శేరి ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు అభిమానులు నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు కూకట్పల్లిలో అన్ని గణేష్ మండపాల కమిటీ సభ్యులు కూడా పాల్గొనడం జరిగింది పాల్గొన్న వారికి పాల్గొన్నని వారికి ఆశీర్వదించిన వారికి నాకు మద్దతు తెలిపిన వారికి శిరస్సు వంచి నమస్కరించి చున్నాను, ఈ కార్యక్రమం లో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరు నా కృతజ్ఞతలు

## కేపిహెచ్ బి కాలనీ లో మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లిం యూత్ మహాన్నదానం

### ముఖ్య అతిథిలుగా ఇంచార్జి బండి రమేష్, జీవీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



దేశంలో హిందూ ముస్లిం క్రిస్టియన్ పండగలు ఏవైనా కులమతాలకు అతీతంగా మతసామరస్యంతో జరుగుతాయని ప్రజలందరూ సోదరుభావంతో ఉత్సవాలు నిర్వహించుకుంటారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పేర్కొన్నారు మిలాద్ ఉన్ నబి సందర్భంగా కూకట్పల్లి ముస్లిం యూత్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు హిందూ, ముస్లిం ఉత్సవాలు ఏకకాలంలో వచ్చినా ప్రశాంత వాతావరణంలో సోదర భావంతో ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో జరుపుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే వర్ని కొనసాగించాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పండుగల నిర్వహణకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేస్తున్నారన్నారు. నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, ఎల్ రాజా, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మగ్దూం, రంగస్వామి, లక్ష్మయ్య, ప్రసన్నకుమార్ , అస్లాం, శివ చౌదరి, బచ్చు మళ్ళీ, అయాజ్, బిజెపి డివిజన్ అధ్యక్షులు వినోద్ గౌడ్, జనసేన డివిజన్ అధ్యక్షులు కొల్లా శంకర్, టిడిపి డివిజన్ అధ్యక్షుడు షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టాలి

### జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

### సహకరించాలని కోరిన జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు






టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం యూనియన్ పకడ్బందీగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం సూరారం వి.ఐ.పి ఫంక్షన్ హాల్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మునిపెన్నడూ లేని విధంగా జర్నలిస్టులకు హౌసింగ్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం జీవోలు జారీ చేసేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తుందని తెలిపారు. ఇది ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం పెద్దలు చూపిస్తున్న మార్గదర్శకళ మేరకు సమాజంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ, మండలాల వారిగా సమావేశాలను నిర్వహించి వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించాల్సిన బాధ్యత మనపైనే ఉందని తెలిపారు. రానున్న వారం రోజులలో ప్రాంతాలవారీగా సమావేశాలను ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియను చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైందని స్పష్టం చేశారు. జిల్లాలో సేకరిస్తున్నటువంటి జర్నలిస్టుల వివరాలను మీడియా అకాడమీకి అందజేస్తామని జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజ్ స్పష్టం చేశారు. వచ్చే నెలలో జూనియర్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని కోరారు. యూనియన్లకు అతీతంగా మండలాలు నియోజకవర్గం వారిగా సీనియార్టీ ప్రతిపాదికతన లిస్టులను తయారు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బిక్షపతి, ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శేరి సతీష్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్పల్లి నియోజకవర్గ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహ్ అలేహీవ సల్లాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని నా మిత్రుడు మహమ్మద్ మగ్దుము వారి మిత్రులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం సంతోషదాయకముని శేరి సతీష్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన షేక్ జాన్ మియా కూతురు పెళ్లి సందర్భంగా పలువురు నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, అంబటి వెంకటేశ్వరరావు, ఉదారపు నాగేశ్వరరావు,నారపోగు కొండల రావు, కొత్తపల్లి బసవయ్య, వెంగళం పాండు రంగాచారి ,మేరా సాహెబ్ , నారపోగుయాకోబు, గునుగుంట్ల లక్ష్మారెడ్డి ,బాబు సాహెబ్,తదితరులు ఉన్నారు.

## బిఆఎస్ హయాంలోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి : హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ వచ్చాకనే ఆగిన ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి అయిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను హరీశ్ రావు ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎల్లంపల్లి ప్రజెక్టు తామే పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో వివక్షకు గురై, పెండింగ్ ప్రాజెక్టుగా మిగిలిన ఎల్లంపల్లి ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చిందన్న విషయాన్ని మరిచిపోతున్నారని అన్నారు. పేరుకే బ్యారేజి పూర్తి చేశారు తప్ప నీళ్లు నింపింది లేదు, రైతులకు ఇచ్చింది లేదని చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలను గాలికి వదిలేశారని అన్నారు. ఎఫ్ ఆర్ ఎల్ 148 మీటర్ల వరకు భూసేకరణ కాలేదు అని, పునరావాస కాలనీలు పూర్తి చేయకపోవడంతో ముంపులోకి వచ్చిన గ్రామాల తరలింపు జరగలేదని పేర్కొన్నారు. కరీంనగర్ %-% మంచిర్యాల రాజీవ్ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మించలేదు అని, 144 మీటర్లకు నీరు చేరితే పాత లోలెవెల్ బ్రిడ్జ్ మునిగిపోయేదని.. రాకపోకలు బంద్ అయ్యేవి అని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఎల్లంపల్లి బ్యారేజి పూర్తి అయినా ఈ కారణాల వలన పూర్తి స్థాయిలో నీరు నింపలేక నిరుపయోగంగా ఉండిపోయిందని, తెలంగాణ వచ్చాకనే పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేసి, ముంపు బాధితులకు నష్ట పరిహారం చెల్లించి, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించి, రాజీవ్ రహదారిపై వేగంగా హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసి ఎల్లంపల్లి జలాశయంలో ఎఫ్ ఆర్ ఎల్ 148 మీటర్ల వరకు 20 టిఎంసిల నీటిని నింపామని వివరించారు. అది బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ఘనత అని వ్యాఖ్యానించారు.

TIMES OF VARTHA (23-09-2024)_times of varha main (13-2).qxd 9/23/2024 5:06 AM Page 3



# లాభాల వాటాన్ని సవరించాలి

**మొత్తం లాభాలపై 33శాతం లాభాల వాటా చెల్లించాలి**

**విస్తరణ పేరుతో సగం డబ్బులు పక్కకు**

**చోద్యం చూస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు**

**హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సింగరేణి విస్తరణ పేరిట సగం డబ్బులను పక్కనపెట్టి, మిగిలిన డబ్బులపై 33శాతం లాభాల వాటాను చెల్లించడం సరైనది కాదని, లాభాల వాటాను సవరించి, మొత్తం లాభాలైన 33 శాతం లాభాల వాటాను కార్మికులకు చెల్లించాలని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్(హెచ్ఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలు 4701 కోట్ల రూపాయలు అని ప్రకటించిన ప్పటికీ, మొత్తం లాభాల మీద లాభాల వాటా ప్రకటించకపోతే సింగరేణిలో గెలిచిన గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి, ప్రాతినిధ్య కార్మిక సంఘమైన ఐఎన్టీయూసీ లు ప్రతిఘటించకపోవడం కార్మిక ద్రోహంగా భావిస్తున్నామ న్నారు. సింగరేణికి వచ్చిన మొత్తం లాభాలు 4701 కోట్ల రూపాయలపై 33 శాతం లాభాల వాటా రూపేణా 1550 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని, గతంలో ఇంతకుముందు ఇలా ఎప్పుడు జరగలేదన్నారు. సింగరేణి విస్తరణ కోసమని విద్యుత్, సోలార్ అని ఏవో మాయమాటలు చెప్పి, కార్మికుల సొమ్ము 2281 కోట్ల రూపాయలను తీసుకుంటుంటే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు చోద్యం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నడు లేని విధంగా సగం డబ్బులు పక్కన పెట్టి, మిగతా దానిలో 33 శాతం ఇచ్చిన అది కేవలం 16 శాతం మాత్రమే అవుతుందన్నారు. సింగరేణికి వచ్చిన మొత్తం లాభాలు 4701 కోట్ల రూపాయల నుండి విస్తరణ పేరుతో సగం డబ్బులు 2281 కోట్ల రూపాయలను పక్కనపెట్టి కేవలం మిగిలిన 2420 కోట్ల రూపాయలకు మాత్రమే 33 శాతం మాత్రమే లాభాల వాటా ఇవ్వడం తప్పని తెలిపారు. వెంటనే లాభాల వాటాను సవరించి, మొత్తం లాభాలైన 4701 కోట్ల రూపాయలపై ప్రకటించిన లాభాల వాటా 33 శాతం 1550 కోట్ల రూపాయలను సింగరేణి కార్మికులకు లాభాల వాటాగా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, నాయకులు బోనాల శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాసరెడ్డి, ముఖేష్, థామస్, సదానందం, రామస్వామి లు పాల్గొన్నారు.

# తలసేమియా, సికిల్ సెల్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

రాష్ట్రంలోని తలసేమియా, సికిల్ సెల్, హీమోఫిలియా వ్యాధిగ్రస్తుల సమస్యలను సంబంధిత అధికారులతో, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి, వారి సమస్యలు పరిష్కరించాలని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ను తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ నివాసంలో ఆయనకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ, అదిలాబాద్ జిల్లాలోని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం రిమ్స్ మెడికల్ కళాశాలలో రక్త ఎక్కించే కేంద్రాన్ని ప్రారంభించాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యం అందించే ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న తలసేమియా, సికిల్ సెల్, హీమోఫిలియో, సికిల్ తాల్ వ్యాధిగ్రస్తులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం డిజబులిటి బిల్లు-2016లో వికలాంగుల గుర్తించిందని, దాని ప్రకారం అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జూన్ 13, 2018 న జిఓ నెంబర్ 5ను విడుదల చేసి, వికలాంగులుగా గుర్తించి, జిఓ ను అమలు చేస్తామన్నారని గుర్తు చేశారు. అయినప్పటికీ జిఓ నేటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారులు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సైతం జిఓ నెంబర్ 5 ను అమలు చేయడం లేదని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఇన్ఫ్యూజ్ పంపులు, దేస్వరాల్ ఇంజక్షన్లు బోన్ మారో మార్పిడి తదితర చికిత్సలు అందేలా ఆరోగ్య శ్రీ పథకంలో చేర్చాలని కోరారు. స్పందించిన ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో మాట్లాడి, తలసేమియా, సికిల్ సెల్ బాధితుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్సోసైట్స్ హెల్త్ కేర్ అసోసియేట్ వైద్యులు డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ ఓంకార్నాథ్, వారి మిత్రబృందం డాక్టర్ శ్రీధర్ మెట్పల్లి వార్, డాక్టర్ ప్రవీణ్, తలసేమియా పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆకలి అందరిదీ గ్రూప్ సభ్యుల సహకారం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగులవంచ రైల్వే కాలనీ గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్‌తో కోపూరి నాగార్జున మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు నేడు ఆకలి అందరిదీ గ్రూప్ ద్వారా గ్రూప్ సభ్యుల సహకారంతో సుమారు 2,3 నెలలకు సరిపోయే నిత్యావసర వస్తువులను, సరుకులను గ్రూప్ సభ్యుల చేతుల మీదుగా ద్వారా వారికి సహకారం అందించడం జరిగింది.

# వైయస్ జగన్ దిష్టిబొమ్మ దగ్ధం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వుతో తయారుచేసిన నెయ్యిని వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ ఆలయాల పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వర్ని, కోటగిరి, మండల కేంద్రాల్లో సమితి సభ్యుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఆలయాల పరిరక్షణ సమితి ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# టిఎస్‌సివి రాష్ట్ర కార్యదర్శిగా ఏ. శ్రీరాము

**నియమించిన టిఎస్‌సివి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ**


టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం




మునుగోడు నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సంస్థన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం పర్యటనలో భాగంగా స్థానిక శేరుగూడెం గ్రామస్తుడు నారాయణపురం మండలం నివాసి అనిమల్ల శ్రీరామ్ నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది అదేవిధంగా సంస్థకు విశేషమైన కృషి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టి ఎస్ సి వి విస్తరించడం కోసం కృషి చేయాలన్నారు బాధ్యతలు స్వీకరించిన అనిమల్ల శ్రీరామ్ మాట్లా డుతూ నర్రి స్వామి కి సంస్థాన్ నారాయణపురం లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావే శానికి ఘన స్వాగతం పలికారు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాకు టీఎస్ ఏవి రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలని అప్పగించినందుకు హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముషం చంద్రశేఖర్, రామ ప్రతిజ్ఞ చారి, నర్రి భగవంతుయ్య , దువ్వ నవీన్, రవి, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు

# ప్రేమ్ సాగర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏరియా జిఎం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన3 పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏరియా జిఎంజి దేవేందర్ ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఆధార భూత కేంద్రీయ విషయాల వర్గ విజయవంతం..

**పాల్గొన్న ఇందుర్ విభాగ్ ఆచార్యులు మాతాజీలు..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:






బాన్సువాడ పట్టణ కేంద్రం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం రోజున ఆధార భూత కేంద్రీయ విషయాల వర్గ ను నిర్వహించడం జరిగినది. ఈ వర్గ లో ఇందుర్ విభాగ్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిరాల ప్రదానాచర్యులు ,ఆచార్యులు,మాతాజీ లు తదితరులు పాల్గొన్నారు. ఉ ద్ఘటన కార్యక్రమంలో భాగంగా ప్రార్థన అనంతరం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఇందుర్ విభాగ్ వ్యవస్థా ప్రముఖ్,శైక్షనిక్ ప్రాముఖ్ పక్కి శ్రీనివాస్ పాల్గొని ఆచార్యులకు మార్గ నిర్దేశం చేయడం జరిగినది. ఆధార భూత విషయాలను వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఆచార్యులు, మాతాజీలు వారి వారి విభాగాల వారీగా విషయాన్ని విషయ ప్రాముక్ ల ద్వారా తెలుసుకోవడం జరిగినది. తదనంతరం సమారోప్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యకమ్రం లో పాఠశాల అధ్యక్షులు వెంకన్న,కార్యదర్శి సిర్థి దత్తన్న,ధర్మ జాగరణ ప్రాముఖ్ గంగన్న, జిల్లా కోశాధికారి బెజుగం సత్యనారాయణ,వివిధ పాఠశాలల ప్రదానా చర్యులు, ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల్ దుర్గామాత భక్తజన బృందం నూతన కమిటీ అధ్యక్షుడు చిలకరాజు రాజు

**మాజీ అధ్యక్షుడు జాజుల రాజు గౌడ్ , మాజీ కోశాధికారి కట్కూరి బద్రి గౌడ్ ఆధ్వర్యంలో**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలంలోని సర్వేలు గ్రామంలో దుర్గామాత భక్తజన బృందం సర్వేల్ ఆధ్వర్యంలో త్వరలో జరిగే శ్రీ దుర్గామాత భక్తజన బృందం 19 వ వార్షికోత్సవల గురించి మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది దుర్గామాత భక్తజన బృందం సర్వేల్ మాజీ అధ్యక్షుడు జాజుల రాజు గౌడ్ మరియు మాజీ కోశాధికారి కట్కూరి బద్రి గౌడ్ లు నూతన దుర్గామాత భక్తజన బృందం అధ్యక్షుడు చిలకరాజు రాజు గారిని సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు చిలకరాజు రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం దుర్గామాత శరన్నవరాత్రి ఉత్తవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తం అని చెప్పారు ఈ యొక్క కార్యక్రమంలో నూతన అధ్యక్షులు చిలకరాజు రాజు ,మాజీ అధ్యక్షుడు జాజుల రాజు ,మాజీ కోశాధికారి కట్కూరి బద్రి , ఉప అధ్యక్షుడు భాస్కర ఈశ్వర్ కోశాధికారి వీరమల్ల శ్రీను ప్రధాన కార్యదర్శి బాలగొని లింగస్వామి కార్యదర్శి కట్కూరి జగత్ మరియు కట్కూరి కుమార్, కట్కూరి జనార్ధన్ ,బాలగొని పృది రాజ్ ,కట్కూరి శ్రీకాంత్ ,తెలుకుంట్ల రవీందర్, బలగొని సాయి, పాల్గొన్నారు.

# ప్రాణాలైనా అర్పిస్తాం అండర్ పాస్ అడ్డుకుంటాం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేట-జనగాం హైవే పైన ఏర్పాటు చేసే అండర్ పాస్ ను ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను పణంగా పెట్టైనా అడ్డుకుంటామని అండర్ పాస్ నిర్మాణ వ్యతిరేక కమిటి సభ్యులు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారం చేసుకునే ఎంతోమంది జీవితాలు అండర్ పాస్ నిర్మించడం వల్ల అంధకారమైపోతాయని చెప్పారు. వలిగొండ నుండి తిరుమలగిరి మీదుగా తొర్రూర్ వరకు నేషనల్ హైవే పనులు సాగుతున్నాయని, తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలోని హైవే రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లుగా ఉంటుందని తెలిపారు. సూర్యాపేట-జనగాం, వలిగొండ-తొర్రూర్ రోడ్డు కు ఇరు ప్రక్కల ఎంతోమంది చిరు వ్యాపారులు చిన్న చిన్న షాపులు, రోడ్డు పక్కన తోపుడు బండ్లు, బట్టి కొట్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని, అండర్ పాస్ తో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, చిరు వ్యాపారుల సుమారు 500 కుటుంబాలు, ఆయా షాపులలో పనిచేసే మందితో కలిపి 1000 కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. తిరుమలగిరి అభివృద్ధికి అడ్డుకట్ట వేయకుండా ఉండాలని ఇంతకుముందే అఖిలపక్షం ఆధ్వర్యంలో హైవే రోడ్డు నిర్మాణం అధికారులకు విన్నవించి నిరసనలు తెలిపిన పట్టించుకోకపోవడంతో 23వ తేదీన అఖిలపక్ష%శీ% ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతున్నామని చెప్పారు. అండర్ పాస్ కాకుండా, తెలంగాణ చౌరస్తాలో రోడ్డు నిర్మాణం చేసి సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, లేకుంటే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి వెళ్లాలని ప్రజల అభిప్రాయం కూడా అదే ఉందని చెప్పారు. ప్రజాభి ప్రాయం సేకరించి ప్రజలకు అనుగుణమైన రీతిలో ప్రభుత్వం పనులు చేయాలని తెలిపారు. ఎంతోమంది చిరు వ్యాపారుల జీవితాలు అంధకారం చేసే విధంగా రోడ్డు అండర్ పాస్ నిర్మాణం చేయడం వలన చిరు వ్యాపారుల జీవనాధారం పోతుందని ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధపడతామని అండర్ పాస్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వాలు వ్యతిరేకంగా పనులు చేయవద్దని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అభిప్రాయం మేరకు అండర్ పాస్ లేకుండా బైపాస్ రోడ్డును తీసుకుని, లేదా ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసి వెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్, మూల రవీందర్ రెడ్డి, బత్తుల శ్రీను, గుండా భాస్కర్, గజ్జల శేఖర్, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, ఎస్. కొండల్ రెడ్డి, కందుకూరి సోమన్న, రాంబాబు, భాస్కర్, మధు, నాని, కందుకూరి ప్రవీణ్, అనగందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో ఆదివారం బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు మహోత్సవాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించిన వికసిద్ధ భారత్ కళా సహకారం కావాలంటే బిజెపిని మరింత బలోపేతం చేయడానికి, ప్రజలను పార్టీలోకి ఆహ్వానించడానికి ,పార్టీ సీనియర్ నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు మహోత్సవాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూరు మండల బిజెపి అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## అటవీ ప్రాంతంలో ఒకరి ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం అంకుల్ తాండ శివారులోని అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కురుమ రామ గౌండ (40) శనివారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మొబైల్ ఫోన్ ఆధారంగా అటవీ ప్రాంతంలో సిగ్నల్ ను గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియవలసి ఉంది.

## బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో రక్తదానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో మమ్మద్ ప్రవక్త పుట్టిన నెల సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. యు మినీటి వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మౌలానా రిజ్వాన్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరేన్లుగా ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యు మ్యూనిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు షకీల్, అక్బర్, యువకులు, ఆసుపత్రి సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా పార్టీ అందుబాటులో ఉంటుంది

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టెల వీరయ్య వయసు 70 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఈ నెల 15 తారికి ఆదివారం రోజు స్వర్గస్తులు అయినారు. వారి దశదినకర్మ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ తరపున 100kg బియ్యం, రూ.5000లు ఆర్థిక సహాయం చేసినారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నలపరాజు స్వామి , మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బిఆర్ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ , శ్రీ రామలిగేశ్వరస్వామి ఆలయ మాజీ చెర్మేన్ వెనుముల జగన్ రెడ్డి , బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వీరమళ్ల జంగయ్య గౌడ్ , కార్యదర్శి కట్టెల మల్లేష్ , శివాలయ మాజీ చేర్మేన్ వర్దం నాగార్జున , వరికుప్పాల శ్రీను , కట్టెల శివయ్య , కట్టెల సత్తయ్య , కట్టెల మరయ్య , గడ్డమిది యాదయ్య , కట్టెల మహేష్ , ఈసం శేఖర్ , తెలుకుంట్ల సంజయ్ , పగిల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మల్లెపాక కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి






తిరుమలగిరి మున్సిపాలిటీ /మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. అధ్యక్షునిగా మల్లెపాక కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సీనియర్ పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్న పెద్ద తేడా ఎలాంటి విభేదాలకు తావి వ్వకుండా పత్రికా రంగాన్ని పాత్రికేయుల సమస్యలను ఎప్పటికప్పుడు సమన్వయం తో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షులుగా ఎస్ కే చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా బానోతు రాములు నాయక్,కార్యదర్శిగా బాకి శ్రీనివాస్, కోశాధికారిగా లింగాల సురేష్,సహాయ కార్యదర్శులుగా కళాశ్రీ ప్రవీణ్,కొమ్ము ప్రవీణ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా నెల్లుట్ల రాజు, గౌరవ అధ్యక్షులుగా బైరబోయిన వెంకటేశ్వర్లు,కందుకూరి లక్ష్మయ్య, చో ల్లేటి రాములు, రెహమాన్ ఆలీ,నిమ్మల వీరన్న,సందీప్ కార్యవర్గ సభ్యులుగా మద్దెల మల్లేష్,గూడ నాగరాజు,క్రిష్ణ,మల్లేష్, పొరెళ్ల వెంకన్న,మహేష్ తదితరులు ఎన్నికయ్యారు.

# ఎట్టకేలకు తేలిన లాభాల వాటా

### ఖరారు కానీ చెల్లింపు తేదీ

### లాభాల వాటా లెక్కలపై గందరగోళం





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం 2023-24ముగిసి, ఆరు నెలల తర్వాత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం కలిసి, రాష్ట్ర ప్రభుత్వంతో కలసి గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన లాభాలపై వెల్లడించి, ఉద్యోగులకు 33 శాతం లాభాల వాటాను ప్రకటించడం జరిగింది. దీనితో లాభాల వాటా పై గందరగోళం ముగియగా, ఇక చెల్లింపే తర్వాయి అనుకున్నారు. కానీ ఈ క్రమంలో ఒకవైపు అనుకున్న టార్గెట్ సాధించినందున 4701కోట్లను నికర లాభాలుగా యాజమాన్యం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు ప్రకటిస్తూ, అందులో నుండి గత సంవత్సరం కన్నా ఒక శాతం లాభాల వాటాను పెంచి ఉద్యోగులకు లాభాల వాటా 33 శాతం చెల్లించనున్నట్లు ప్రకటిస్తూ, దీనితో ప్రతి కార్మికుడికి సరాసరిన 1,90,000 వరకు వస్తాయని అంచనాగా చెప్పారు. మిగిలిన 2281 కోట్ల లాభాలను సంస్థ అభివృద్ధి, విస్తరణ పేరిట అంటూ పక్కన పెడుతున్నామని వివరణ ఇచ్చారు. ఇక్కడే కార్మికులు అయోమయానికి గురవుతున్నారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణికి 4701 కోట్ల రూపాయలు నికర లాభం రాగా, అందులో నుండి సింగరేణి విస్తరణ పేరిట 2281 కోట్ల రూపాయలను పక్కనపెట్టి, మిగిలిన 2420 కోట్ల రూపాయల నుండి 33 శాతం అంటే 796 కోట్ల రూపాయలు లాభాల వాటాగా ఉద్యోగులకు దసరా పండుగ లోపు చెల్లించనున్నారు. దీంతో కార్మికునికి సుమారుగా 1,90,000 లాభాల వాటా రూపంలో బోనస్ అందుకోనున్నారు. నికర లాభం 4701 కోట్ల రూపాయల నుండి 33 శాతం లాభాల వాటా చెల్లించినట్లయితే సుమారు 1550 కోట్ల రూపాయలు లాభాల వాటా రూపంలో ప్రతి కార్మికుడికి ఎక్కువ మొత్తంలో లాభాల వాటా రావాల్సి ఉండగా, కానీ 2420 కోట్ల రూపాయల పైనే 33 శాతం ఇవ్వడాన్ని చూసుకుంటే 16 శాతం అవుతుంది కదా అని కార్మికులు అయోమయానికి గురవుతున్నారు. దీనిపై ఎవరికి తోచినట్టు వారే ఒకరినొకరు విమర్శించుకోవడంతో కార్మికులు అయోమయానికి గురవుతున్నారు.

### చెల్లింపు తేదీపై కుతుహలం

సింగరేణి యాజమాన్యం, రాష్ట్రప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు లాభాల వాటా ప్రకటిస్తూనే దసరా పండుగ లోపు కార్మికుల ఖాతాలో లాభాల వాటాను జమ చేయడం జరుగుతుందని ప్రకటిస్తూ, చెల్లింపు తేదీని ప్రకటించకపోవడంతో లాభాల వాటా ఎప్పుడు చెల్లిస్తారనే కుతూహలం కార్మిక వర్గంలో నెలకొంది. దసరా పండుగ లోపు అనగా సెప్టెంబర్ వేతనంతో పాటు అక్టోబర్ లో చెల్లిస్తారా లేదా కార్మికులకు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా దసరా పండుగ ముందు చెల్లించే దసరా పండుగ అడ్వాన్స్ తో తోపాటే చెల్లిస్తారా లేదా పండుగకు కొద్ది రోజులు ముందు చెల్లిస్తారా అనే సంశయం కార్మికుల నుండి వినిపిస్తున్నాయి. లాభాల వాటాపై సింగరేణి వ్యాప్తంగా తీవ్ర చర్చ సాగుతున్న నేపథ్యంలో తొందరగానే లాభాల వాటా చెల్లించి, ఈ గందరగోళానికి తెర దించుతారా, అసలు లాభాల వాటా ఎప్పుడు చెల్లిస్తారు అని కార్మిక వర్గం కుతూహలంగా లాభాల వాటా చెల్లింపుతేది ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

### లాభాల వాటాపై విమర్శల వెల్లువ



సింగరేణికి వచ్చిన లాభాల్లో నుండి గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ కోసం 2281 కోట్ల రూపాయలు పక్కకు పెడుతున్నామని చెప్పగా, గత ప్రభుత్వాలు ఈ విధంగా ఎప్పుడు చెప్పలేదని, తమ ప్రభుత్వం పారదర్శకంగా చెబుతున్నదని ఒకవైపు కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు చెబుతుండగా, గుర్తింపు సంఘమైన ఏఐటియుసి నాయకులు స్థూల లాభం, ఎన్నికల లాభాలు అంటూ పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. ప్రతిపక్ష కార్మిక సంఘాలు, కార్మికులు మాత్రం నికర లాభాలు 4701 కోట్ల రూపాయలు అని చెప్పినప్పుడు, ఆ లాభాలలో నుండే కార్మికులకు లాభాల వాటాగా సుమారు 1550 కోట్ల రూపాయలు ఇవ్వాలని, అలా కాకుండా 2420 కోట్ల రూపాయల నుండి 33 శాతం పేరిట 796 కోట్ల రూపాయలు ఇవ్వడం ఏమిటని పలుతీర్ల ఒకరినొకరు విమర్శించుకుంటూ పోతున్నారు. అసెంబ్లీలో చేస్తున్న బడ్జెట్ రాజకీయాలు సింగరేణి లాభాలు, కార్మికుల లాభాల వాటాపై చేస్తున్నారా అని మండిపడుతున్నారు. సింగరేణికి నికర లాభం 4701 కోట్ల రూపాయల నుండి లాభాల వాటా 33 శాతం అంటే సుమారు 1550 కోట్ల రూపాయలు వస్తాయని, కేవలం 796 కోట్లు అంటే 16 శాతం మాత్రమే ఉంటుందని లెక్కలతో సహా ఒకవైపు కార్మికులు సోషల్ మీడియాలో చర్చ సాగిస్తున్నారు. దీనిపై యాజమాన్యం కానీ గెలిచిన సంఘాలు కానీ లెక్కలతో కార్మికుల ముందు ఉంచితే ఈ గందరగోళానికి తెరపడే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే డివిడెంట్లు 4 వేల కోట్ల రూపాయలు ఇస్తారా లేదా కార్మికులు పంచే వాటాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే డివిడెంట్లు ఇస్తారా అనేది వేచి చూడాలి.

## మహమ్మద్ అలీ షబ్బీర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నిఖత్ జరీన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తనను డీఎస్పీ గా నియమించినందుకు నిఖత్ జరీన్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా షబ్బీర్ అలీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ నివాస గృహంలో కుటుంబ సమేతంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్, ఒలింపిక్ అథ్లెట్ నిఖత్ జరీన్ ఆమె తల్లిదండ్రులతో కలిసి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా ఆదివారం హైదరాబాదులోని జూబ్లీ హిల్స్‌లో ఉన్న తన నివాసంలో కలిశారు. నిఖత్ జరీన్ తెలంగాణలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (స్పెషల్ పోలీస్) గా తన నియామకాన్ని పొందడంలో షబ్బీర్ అలీ చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల భవిష్యత్తు కోసం రేవంత్ రెడ్డి విజన్‌ను ముఖ్యమంత్రి గురించి వివరించారు. ఒలింపిక్ స్థాయి అథ్లెట్లను తయారు చేసేందుకు వచ్చే విద్యా సంవత్సరంలో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఔత్సాహిక క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడానికి, ప్రపంచ స్థాయి క్రీడా పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి అంతర్జాతీయ కోచ్‌లను తీసుకువస్తామని ఆయన చెప్పారు. 2036 సమ్మర్ ఒలింపిక్స్‌కు హైదరాబాద్‌లో ఈవెంట్‌ను నిర్వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డిని షబ్బీర్ అలీ ప్రశంసించారు. అగ్రశ్రేణి క్రీడా మౌలిక సదుపాయాలను నిర్మించడంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి యువ ప్రతిభను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. దేశంలో మొత్తం క్రీడలు, ఆటలకు హైదరాబాద్‌ను హబ్‌గా మార్చాలనుకుంటున్నామని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం కారణంగా 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణకు చెందిన అథ్లెట్లు భారత్‌కు అత్యధిక పతకాలు సాధిస్తారని షబ్బీర్ అలీ విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో 2000లో ఆఫ్రో ఏషియన్ గేమ్స్, ప్రపంచ సైనిక క్రీడలను నిర్వహించిన గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్ వైభవాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటోందని షబ్బీర్ అలీ చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న స్టేడియాలను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. వీటిని తరచుగా క్రీడల కోసం ఉపయోగించారు. రాజకీయ లేదా ప్రైవేట్ కార్యక్రమాలకు ఉపయోగిస్తారు. హైదరాబాద్‌లోని బగారీ కాంచెలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సంబంధించి బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) తో ప్రాథమిక చర్చలు కూడా సానుకూలంగా ఉన్నాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభను పెంపొందించడానికి సమగ్ర క్రీడా విధానంతో సహా క్రీడలను ప్రోత్సహించడానికి వివిధ చర్యలను ప్రారంభించిందని ఆయన సూచించారు. అంతర్జాతీయ క్రికెటర్ మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్ వంటి అత్యుత్తమ అథ్లెట్లకు గ్రూప్ %×% పోస్ట్‌లను అందించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని షబ్బీర్ అలీ ప్రస్తావించారు. సిరాజ్ అర్హతలు గ్రూప్ %×% పోస్ట్ కోసం విద్యా అవసరాలను తీర్చలేనప్పటికీ, అతని క్రీడా విజయాలకు గుర్తింపుగా మినహాయింపు ఇవ్వబడిందన్నారు. జరీన్, ఆమె డి.ఎస్.పి పోస్ట్‌తో పాటు, ఆమె సాధించిన విజయాలకు రూ. 2 కోట్ల రివార్డ్ కూడా లభించిందని గుర్తు చేశారు. 2024 - 25 బడ్జెట్‌లో స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కోసం రూ.321 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దేశంలో క్రీడల్లో మొదటి స్థానంలో ఉన్న హర్యానా వంటి రాష్ట్రాల తో పోటీపడి తెలంగాణను మొదటి స్థానంలో ఉంచాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. రాష్ట్ర కొత్త క్రీడా విధానం, మండల కేంద్రాలలో స్టేడియంల నిర్మాణంతో సహా క్రీడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడుగు గంగాధర్, జావిద్ అక్రమ్, నిఖత్ జరీన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఎన్నిక...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం ప్రాంగణంలో గ్రామపెద్దలు, ప్రముఖులు, యువకులు సమావేశం నిర్వహించి సార్వజనిక్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా తాడు మహేష్, ప్రధాన కార్యదర్శిగా రాజుల దేవి పవన్, కోశాధికారిగా నందాల శామ్, మిగతా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రముఖులు ,యువకులు పాల్గొన్నారు.

## వీధి కుక్క దాడిలో బాలుడికి గాయం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వీధి కుక్క దాడిలో బాలుడికి గాయమైన ఘటన బోధన్ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. పట్టణంలోని పాన్ గల్లీకి చెందిన బాలుడు ఇంటి బయట ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్క దాడి చేసి ముఖంపై గాయపరిచింది. వెంటనే స్థానికులు అప్రమత్తమై కుక్కను తరమడంతో బాలుడికి ప్రాణాపాయం తప్పినట్లయింది.

## కనీస వేతనాలు అమలు కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్స్ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు, వాటి పరిష్కారాలు, భవిష్యత్తు కార్యక్రమాలకు సంబంధించి చర్చించడం జరిగింది. సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పలు అంశాలను చర్చించి, ఈ కింది తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు తక్షణమే అమలు చేయాలన్నారు. పని భారం తగ్గించాలన్నారు. జాబ్ చార్ట్, వీక్లీ ఆఫ్ అమలు చేయాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలకు పెంచి, బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. మోడల్ స్కూల్ సిబ్బందికి కేజీబీవీ పద్ధతిలోనే వేతనాలు ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజేషన్ ప్రక్రియను పరిశీలించాలన్నారు. కనీస వేతనాల అమలులో ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తే, ఆందోళనలను ఉధృతం చేసి, సమ్మెకు వెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టీ.యు జిల్లా అధ్యక్షులు ఎం. ముత్తెన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, కేజీబీవీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఈశ్వరి, జిల్లా అధ్యక్షురాలు హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి సుమలత, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంతి, సంధ్య, సహాయ కార్యదర్శి సుజాత, దివ్య, కోశాధికారి శోభ, నాయకులు రాధ, లత రమ, శారద, సరోజ, సుమలత, ఉమా, సుమలత, సరస్వతి, అరుణ, జ్యోతి, విక్టోరియా, సునీత పాల్గొన్నారు.

TIMES OF VARTHA (23-09-2024)_times of varha main (13-2).qxd 9/23/2024 5:07 AM Page 5

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
23-09-2024



## జిపి కార్మికులకు దుస్తుల పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు కందగట్ల రామచందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిపి కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం కొనసాగుతూ ఉంది. ఈనెల 17న నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల జిపి కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈమేరకు ఆదివారం కుర్నాపల్లి, మంగల్పాహాడ్, ఠాణాకలాన్ గ్రామాల్లో జిపి కార్మికులకు బట్టలను బీజేపీ నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కో కన్వీనర్ సూరకిరణ్, బిజెపి సీనియర్ నాయకుడు మల్లెపూల శ్రీనివాస్, ప్యాట గంగాధర్, చైతన్య, సాయిరెడ్డి, బట్టురాజు, సాయిరెడ్డి, రాజేందర్, బండ విట్టల్, మహేష్, సాయి వేణు, దేవేందర్, రాజాగౌడ్, గెంట శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైన్సే మానవాళి అభివృద్ధికి మూలాధారం

**ఇందూరు బాలోత్సవ కమిటీ చీఫ్ పాట్రన్ డాక్టర్ జయని నెహ్రూ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సైన్స్ సబ్జెక్ట్ అనేది మానవాళి అభివృద్ధికి మూలాధారం అని, నేటి బాలలే రేపటి పౌరులు.. వారి గురించి ఆలోచించటం అంటేనే దేశ భవిష్యత్తు గురించి పట్టించుకోవటం ఆస్ఫూర్తితో ఇందూరు బాలోత్సవం పేరిట చదువుల పండగని నవంబర్ 8, 9 తేదీలలో మోపాల్ లోని ప్రెసిడెన్సి స్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఇందూరు బాలోత్సవ కమిటీ చీఫ్ పాట్రన్ డాక్టర్ జయనీ నెహ్రూ తెలిపారు. ఆదివారం నిజామాబాదులోని రెడ్ క్రాస్ సొసైటీ మీటింగ్ హాల్లో జరిగిన రిసెప్షన్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైన్సే మానవాళి అభివృద్ధికి మూలమని దానిని చిన్నప్పటినుంచే బోధించడం జరగాలని ఆమె అన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన తెలంగాణ బాలోత్సవ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమయ్య మాట్లాడుతూ జీవితానికి చదువు చాలా ముఖ్యమే కానీ పిల్లలు ఒత్తిడితో కష్టపడి కాక ఇష్టపడి చదివే వాతావరణం కావాలన్నారు. వారి అభిరుచులను, శక్తులను, చైతన్యాన్ని, సృజనాత్మకతను ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలన్నారు.

కుల. మత తారతమ్యాలకు అతీతంగా అంతా ఒకటనే భావన పెరగాలని, చిన్నారులలో ఇటువంటి విశాల భావాలు పెరగటానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి, ఇందూరు బాలోత్సవం - పిల్లల జాతర తప్పక ఉపయోగపడుతుందన్నారు. రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి నర్ర రామారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణ కు సంబంధించి వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెన్సీ స్కూల్ ప్రధాన ఆచార్యులు పవన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతున్న ఈ కార్యక్రమాన్ని తమ స్కూల్లో నిర్వహించటం ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. కోశాధికారి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఇందూరు బాలోత్సవాన్ని విజయవంతం చేయడానికి విద్యారంగా ప్రముఖులు ప్రైవేటు ప్రభుత్వ స్కూలు బాధ్యులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్సా ఆంజనేయులు మాట్లాడుతూ తమ రెడ్ క్రాస్ సొసైటీ బాలోత్సవం విజయవంతానికి కృషి చేస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ లోని విద్యార్థినీ విద్యార్థులను అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ యూనియన్ నాయకులు మదన్మోహన్, ఈవిల్ నారాయణ, బన్సీలాల్, రాధాకృష్ణ, మధుసూదన్ రావు, వివిధ సబ్జెక్టుల ఎక్స్క్లూటివ్ టీచర్లు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని, తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల కింద మంత్రిమండలి సమావేశంలో తీర్మానించిన అంశాలలో మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, హ్యాండ్లూమ్ సంస్థకు కొండా లక్ష్మణ్ పేర్లు పెట్టడం స్వాగతిస్తున్నాం అన్నారు. కానీ తెలుగు యూనివర్సిటీ అంటేనే గుర్తుకు వచ్చే పొట్టి శ్రీరాములు పేరు మార్పును రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలనీ సూచిస్తున్నానన్నారు. ఎందుకంటే పొట్టి శ్రీరాములు ఒక రాష్ట్ర నాయకులు కాదు జాతీయ నాయకులు స్వతంత్ర పోరాటంలో గాంధీతో కీలక పాత్ర పోషించిన వ్యక్తి, దళితుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు దళితులను గుడులలోకి ప్రవేశింపచేయాలనీ నిరాహార దీక్ష చేసి మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని గుర్తు చేశారు. ప్రతేక ఆంధ్ర రాష్ట్రము కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి అని, అలాంటి జాతీయ నాయకుని పేరు మార్చడం అనేది స్వాతంత్ర సమరయోధులను, జాతీయ నాయకులను అవమానించడమే అవుతుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తెలుగు వారి మనోభావాలు దెబ్బతినకుండా ఈ విషయంలో పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సురవరం ప్రతాపరెడ్డి అంటేనే రాజకీయ, సాంఘిక చైతణ్యానికి గుర్తుకు వచ్చే పేరు, వారు పత్రిక సంపాదకులుగా, పరిశోధకులుగా, పండితులుగా, రచయితగా, క్రియాశీలక ఉద్యమకారునిగా నిజాం నిరంకుశ పాలనలో తెలుగు వారిపై జరుగుతున్న అఘాత్యాలను, అవమానాలకు వ్యతిరేకంగా తన కలంతో ప్రజలను చైతన్యం చేసిన మహనీయులు సురవరం ప్రతాపరెడ్డి అని తెలిపారు. అలాంటి మహనీయుని పేరు చిరస్థాయిగా తెలంగాణ బిడ్డల గుండెల్లో నిలవాలంటే ప్రతేక తెలంగాణ ఉద్యమనికి ప్రాణం పోసిన ఉస్మానియా యూనివర్సిటీకి అతని పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కాబట్టి అలాంటి నిజాం పేరు మర్చి సురవరం పెట్టాలని, అలాగే తెలంగాణ ప్రజల ఆకాంక్ష, అస్తిత్వానికి ప్రతీకలైన జిల్లాల పేర్ల మార్పు పై నేను అసెంబ్లీలో ప్రస్థావించినట్లుగా హైదరాబాద్ ను భాగ్యనగర్ గా చేయాలని, నిజామాబాదును ఇందూర్ గా చేయాలని, ఆదిలాబాద్ ను ఎదులాపురంగా చేయాలని, మహబూబ్ నగర్ ను పాలమూరుగా, మహబూబాబాద్ ను మానుకోటగా, వరంగల్ ను ఓరుగల్లు గా జిల్లాల పేర్ల మార్పు పై కూడా వెంటనే మంత్రిమండలి సమావేశం అయ్యి ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ నిజంగా తెలంగాణ బిడ్డవైతే, నీకు దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టు.., హైదరాబాద్ కు భాగ్యనగర్ పేరు పెట్టు అదేవిధంగా నిజామాబాదుకు ఇందూర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించనకుండా ఎంఐఎం పార్టీ కాళ్ళ దగ్గర తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినప్పుడే నీ బాగోతం, నీ పార్టీ బాగోతం తెలంగాణ ప్రజలకు అర్థం అయిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ బిడ్డగా అలోచించి ప్రజాబిష్టాలను, ఇచ్చిన గ్యారంటీలను, హామీలను నెరవేర్చే విదంగా పాలనకొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎడపల్లి మండలంలో వరికోతలు షురూ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



వర్షాకాలంలో సాగు చేసిన వరి పంట కోతలను ఎడపల్లి మండల రైతులు ఆదివారం ప్రారంభించారు. ఎడపల్లి మండలంలో సుమారు 12వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా చెరువు కింద, బోరుబావులు వంటి నీటి వనరులు ఉన్న చోట పంట చేతికి వచ్చింది. ముందుగా జూన్ నెలలో నాట్లు వేసిన వరి పైరు ప్రస్తుతం కోత దశకు రావడంతో కోతలు ప్రారంభమయ్యాయి. ఎడపల్లి మండల జైతపూర్ గ్రామానికి చెందిన రైతులు మధన్, శ్రీనివాస్ లు తమ భూముల్లో సాగుచేసిన వరి పంట కోతకు రావడంతో డివిజన్లోనే మొదటగా కోత మిషన్ తో పంట నూర్పిడి చేశారు. ప్రస్తుతం పచ్చి ధాన్యానికి రూ.2250 ధర పలుకుతుందని రైతులు పేర్కొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కుటుంబ కలహాలతో వివాహిత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లి మండలం బాపూనగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామానికి చెందిన బర్మావత్ అనిత(38)అనే మహిళ గేదెల విషయంలో భర్తతో జరిగిన కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి మాలిబాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. మృతురాలికి ముగ్గురు కొడుకులున్నారు.

# క్వాటర్ ఫైనల్‌కు చేరిన జిల్లా బాల బాలికల సాఫ్ట్బాల్ జట్లు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా బాలబాలికల జట్లు క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాయి. ఈనెల 21 నుంచి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ క్రీడ మైదానం రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న 10వ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు పెద్దపల్లి జట్టుపై 11 - 0తో, హనుమకొండ జట్టుపై 4 - 0తో, నిర్మల్ జట్టుపై 11 - 0తో, కరీంనగర్ జట్టు పై 10 - 0 తో గెలుపొంది పూల్ విన్నర్ గా నిలిచి క్వాటర్ ఫైనల్ కు చేరింది. బాలుర జట్టు వరంగల్ జట్టుపై 12 - 0తో, మహబూబాబాద్ జట్టుపై 10 - 0తో, సిద్దిపేట్ జట్టుపై 10 - 0తో, కరీంనగర్ జట్టుపై 11 - 0తో జట్లపై గెలిచి పూల్ విన్నర్ గా నిలిచి క్వాటర్ ఫైనల్ కు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మూర్కంటి గంగా మోహన్ ఇరుజట్లను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా జట్టు క్రీడాకారులు ఉమ్మడిగా కృషిచేసి జట్టును ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేయాలన్నారు. ఈ జట్టుకు కోచ్ మేనేజర్లుగా రాజ్ కుమార్, ఈ. నరేష్, ఎం. సుజాత, భూలబాయ్ వ్యవహరిస్తున్నారు.

## చేపల వేటకు వెళ్లి.. కెనాల్ పడి వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు కాలువలో పడిమృతి చెందిన ఘటన రెంజల్ మండలం మౌలాలి తండాలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి...రెంజల్ మండలంలోని మౌలాలి తండాకు చెందిన జాదవ్ సంతోష్ (38) ఆదివారం చేపల వేటకు గ్రామ సమీపంలో గల అలీసాగర్ మెయిన్ కెనాల్ కి వెళ్లి తిరిగిరాక పోయేసరికి కుటుంబ సభ్యులు కాలువ పరిసరాలను గాలించారు. కాలువపై మృతుని దుస్తులు ఉండడంతో అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ సిబ్బందికి సమాచారం అందించి నీటి విడుదలను నిలిపివేశారు. సంతోష్ కోసం గాలించగా కెనాల్ లో పడి మృతిచెంది ఉన్నాడని, మృతుని తండ్రి జాదవ్ వసంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పంచనామా అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై వినయ్ తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# బోధన్ సంతలో రెచ్చి పోతున్న సెల్ ఫోన్ దొంగలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి సెల్‌ఫోన్ అనివార్యం. అలాంటి ఫోన్లనే టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. నగదు రహిత లావాదేవీలకు ప్రాధాన్యత పెరుగుతున్న పరిస్థితుల్లో చాలా మంది నగదు లేకుండా ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారు. అంగడికి వచ్చి జాగ్రత్తగా లేకుంటే సెల్‌ఫోన్ మాయమౌతుంది. సరుకులు కొనుగోలు చేసే పనిలో నిమగ్నమై ఉండగా ఆగంతకులు ఫోన్లు ఎత్తుకెళ్తున్నారు. బోధన్ పట్టణంలో ప్రతి ఆదివారం సంత జరుగుతుంది. చుట్టు పక్కల గ్రామాలతోపాటు తండాల ప్రజలు అధికసంఖ్యలో ప్రతి ఆదివారం సంతకు వచ్చి నిత్యావసర సరుకులు, కూరగాయాలు తదితర వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. సంతలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో మాటు వేసే అగంతకులు సెల్‌ఫోన్లను మూడోకంటికి తెలియకుండా కొట్టేస్తున్నారు. కొంతమంది ముఠాగా ఏర్పడి మొబైల్ ఫోన్ల చోరీలకు పాల్పడుతున్నట్లు పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్ని నెలలుగా ప్రతి ఆదివారం సంతలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నాయని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెల్‌ఫోన్ పోయిన బాధితులు వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటివరకు పోయిన సెల్‌ఫోన్లుగానీ, దొంగలుగానీ దొరకలేదు. దీంతో సంతకు వచ్చే ప్రజలు ఫోన్లు తీసుకురావాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు సెల్‌ఫోన్ దొంగలను పటుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మహిళను చెట్టుకు కట్టేసి..జుట్టు కత్తిరించి

తన గ్రామానికి చెందిన పర పురుషుడితో అక్రమ సంబంధం పెట్టుకుందన్న ఆరోపణపై ఒక మహిళను చెట్టుకు కట్టేసి, జుట్టు కత్తిరించి, ముఖానికి మసి పూసిన పంచాయతీ పెద్దలను పోలీసులు అరెస్టు చేశారు. హతీగావ్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఛోట్కీ ఇబ్రహింపూర్ గ్రామంలో ఆదివారం ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధింది 15 మందిని అరెస్టు చేసిన పోలీసులు మరో ఐదుగురు నిందితుల కోసం గాలిస్తున్నారు. ముంబైలో పనిచేస్తున్న బాధితురాలి భర్త సెలవులపై గ్రామానికి తిరిగిరాగా తన భార్యకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్లు తెలిసింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త ఫిర్యాదుపై ఆ మహిళ కుటుంబం సమక్షంలో ంపచాయతీ ఏర్పాటు చేశారు. పంచాయతీ ఆదేశాల మేరకు గ్రామస్తులు ఆ మహిళను చెట్టుకు కట్టేసి ఆమె జుట్టు కత్తిరించారు. ఆమె ముఖానికి మసి పూసినట్లు అదనపు ఎస్‌పి సంజయ్ రాయ్ తెలిపారు. కాగా..నలుగురు పిల్లల తండ్రయిన ఆ మహిళ ప్రియుడు అడ్డుపడేందుకు ప్రయత్నించగా అతడిని గ్రామస్తులు చితకబాదారు. దీంతో అతను అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు గ్రామాన్ని చేరుకుని బాధిత మహిళను పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 20 మందిపై కేసు నమోదు చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
23-09-2024


## అన్నదాతలు సంక్షేమంగా ఉంటేనే

# దేశం,గ్రామాలు బాగుపడతాయి

**రైతుల రుణమాఫీకి కాంగ్రెస్ కట్టుబడి ఉంది**

**రైతుల ఖాతాల్లో రూ.7650 కోట్ల జమ**

**ప్రతి వ్యవసాయ మార్కెట్ యార్డులలో గిడ్డంగులను నిర్మిస్తాం**

**రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

నేను పదవులలో ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమం కోసం కృషి చేసా.. అలాగే ప్రభుత్వపరంగా పదవులను పొందే ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యతగా వ్యవహరింస్తూ అన్నదాతలకు, ప్రజలకు కావలసిన పనులను అడిగి తెలుసుకొని వారికి సేవ చేస్తేనే మీరు అలంకరించిన పదవులకు సార్ధకత చేకూర్చిన వారౌతారని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార, చేనేత శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహొూత్సవ కార్యక్రమం ఆదివారం ఆలేరులో నిర్వహించబడింది. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే ముందు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలేరు పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.. ప్రమాణస్వీకారం మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఇచ్చిన హామీల మేరకు రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని ఇంతవరకు రైతుల ఖాతాలలో రూ.7650 కోట్లలను వారి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని మంత్రి వివారించారు.అంతేకాక అన్నదాతలు పండించిన ధాన్యాలను మార్కెట్ యార్డులకు తరలించినవాటిని భద్రపరుచుకునేందుకు గిడ్డంగులను ప్రతి మార్కెట్ యార్డులో నిర్మించనున్నామని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో అన్నదాతలు బాగుంటేనే దేశంలోని పట్టణాలు, గ్రామాలు బాగుంటాయని మంత్రి ఆశాభావం వ్యక్తపరిచారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రాంతానికి మణిహారంగా పరిగణించబోయే అర్ ఆర్ అర్ ప్రతిపాదనలను కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభించనున్నామని ఆయన వివరించారు. అంతేగాక చేపట్టబోయే అభివృద్ధి పనులలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి పాల్గొనబోనున్నానని మంత్రి తుమ్మల నాగేశ్వరావు వివరించారు. నల్గొండ జిల్లాలో ఆగిపోయిన సాగునీటి ప్రాజెక్టులను పొలం ప్రారంభించేందుకు తర్వాత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో త్రాగునీరు సాగునీరు అందించటమే గాక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని మహిళలకు సముచిత స్థానం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే వారికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని మంత్రి వివరించారు. ఆలేరు నియోజకవర్గం లో నెలకొని ఉన్న సమస్యలు తనకు తెలుసునని వివరించారు. తమ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీల మేరకు గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి విద్యుత్ కనెక్షన్ పై 2 యూనిట్ల కరెంట్ మాఫీ ఇవ్వడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నల్లగొండ రంగారెడ్డి జిల్లాలో మత డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఆలేరు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, ఇరిగేషన్ మార్కెటింగ్ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# వెల్లుల్లి @400



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నిత్యావసర లైన కూరగాయల ధరలు మళ్లీ నింగినంటుతున్నాయి. వెల్లుల్లి ఘాటెక్కింది. ఏకంగా కిలో ధ ర రూ.400కు పెరిగిపోయింది. దృఢమైన రె బ్బలతో కూడిన వెల్లుల్లి గడ్డలు మార్కెట్లో కనిపిచంటం లేదు . రైతు బజార్లలో అది కూడా నాసిరకం సరుకే లభిస్తోంది. ఒక వైపు చైనా వె ల్లుల్లి దిగుమతులను అడ్డుకుంటుంటే ..మరోవైపున దేశీయంగా వెల్లుల్లి దిగుమతులు వినియోగానికి సరిపడినంతగా లభ్యతలేదని మా ర్కెట్ వర్గాలు చెబుతున్నాయి.కిలో రూ.150 నుంచి రూ.200కు మించని వెల్లుల్లి ధరలు ఇంతగా పెరిగిపోవటం ఆందోళన గొలుపుతోంది. పుదీనా కట్ట ముట్టుకుంటే షాక్ ఇస్తోం ది. కొత్తిమీర కట్ట కూడా అదే పరిస్థితి. ఆదివా రం రైతు బజార్లలో కొత్తిమిర కట్ట ధర రూ.50 పలికింది. పుంటికూరకు కూడా గిరాకీ పెరిగిం ది.

ఒక్కో కట్ట రెండేసి రెమ్మలతో కలిపి నాలు గు ఒకేకట్టగా చేసి రూ.20చొప్పున విక్రయిస్తున్నారు. అదికూడా తాజాదనంలేని పుంటిఆకు లే దిక్కవుతున్నాయి. ఉల్లిపొరక రూ.45కు చే రింది. ఇతర ఆకు కూరల ధరల పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఉల్లిగడ్డల ధరలు గత వారం రోజులుగా కిలో రూ.50కి తగ్గటం లేదు.ఇప్పట్లో వీటి ధరలు తగ్గే అవకాశాలు తక్కువే అని వ్యాపారులు చెబుతున్నారు. బయటి మార్కెట్లలో కిలో రూ.55నుంచి రూ.60ధరలో విక్రయిస్తున్నారు. బెంగుళూరు టమటా కిలో రూ.35నుంచి కిందకు దిగటం లేదు. బీన్స్ ధరలు ఏకంగా రూ.150కి చేరిపోయాయి. బ్రాడ్ బీన్స్ రూ.70కి చేరాయి.బీట్రూట్ ధరలు కిలో రూ.40కు పెరిగాయి. కాకరకాయలు ధరలు మరింతగా చేదెక్కాయి.

కిలో 30నుంచి రూ.40కి లభించే వీటి ధరలు కిలో రూ.80చొప్పున విక్రయిస్తున్నారు. వంకాయల ధర రూ.40, క్యాబేజి రూ22, కాప్సికం రూ.60చొప్పున పెరిగాయి.. నాశిరకం చిక్కడు కాయల ధరలు కూడా రూ80నుంచి 100కు చేరాయి.క్యారెట్ ధరలు మండిపోతున్నాయి.కిలో రూ.40కి మించిన వీటి ధరలు ఏకంగా రూ.63కు చేరాయి. కాలిఫ్లవర్ రూ.35,ముల్లంగి రూ.60కి పేరిగాయి. అల్లం మరింత ప్రియంగా మారింది. మార్కెట్లకు కొత్త పంట చేరుతున్నా అల్లం ధరలు మాత్రం తగ్గటం లేదు. కిలో రూ.160చొప్పున విక్రయిస్తున్నారు. ఈ సీజన్లో ధరల ఘాటు కొంత తగ్గింది అంటే అది పచ్చిమిరప ఒక్కటే కనిపిస్తోంది. నెల కిందట రూ.60నుంచి 80వరకూ ధర పలికిన పచ్చిమిరప మార్కెట్లో తెల్లరకం రూ.30,నల్ల రకం మిరప రూ.40కి తగ్గాయి. బెండకాయల ధరలు ప్రేలిపోతున్నాయి. కిలో రూ.25కు మించని వీటి ధరలు ఏకంగా రూ.60కి పేరిగిపోయాయి. పుదీనా కట్ట రూ.72కు పెంచివేశారు. బంగాళదుంపలు కిలో రూ.30, ముల్లంగి రూ.60, పొట్లకాయ రూ.60, చిలగడదుంప రూ.50, టామాటా కిలో రూ.30చొప్పున విక్రయాలు జరిగాయి.

**పల్లినూనె రూ.146**

రైతుబజార్లలో విజయ బ్రాండ్ నూనెల ధరలు లీటరు వేరుశనగ నూనె ప్యాకెట్ రూ.146చొప్పున విక్రయిస్తున్నారు. పొద్దుతిరుగుడు రూ.130, పాయాయిల్ రూ.122, రైస్ బ్రాన్ ఆయిల్ రూ.132, నువ్వుల నూనె రూ.220 ధరలతో విజయ బ్రాండ్ ఔట్లెట్ల ద్వారా విక్రయిస్తున్నారు.



## యాదగిరిగుట్ట పద్మశాలి నిత్యఅన్నదాన సత్రంలో ఉచిత అన్నదానం ప్రారంభం

**సమాజం నన్ను సన్మానించడం జరిగిందంటే తన బాధ్యతలను గుర్తు చేస్తుంది**

**రచ్చ శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర కాలింగ్ కౌన్సిలింగ్ సభ్యులు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రాజకీయంగా ఏదైనా ప్రతి నాయకుడు తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో ఎదిగిన నాడే నిజాయితీగా తన వర్గం అభ్యున్నతికి సేవ చేయడమే గాక సమాజసేవ చేసే భాగ్యం కలుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, యాదగిరిగుట్ట పద్మశాలి అన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఆయన రెండవసారి యాదగిరిగుట్ట నిత్యఅన్నదాన సత్రం ప్రాధాన కార్యదర్శిగా ఎన్నిక కావడమే గాక భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర నేత మోత వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ ఐక్యవేదిక నాయకులు భువనగిరి శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో ఆయనకు యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం నాయకులు, కార్యకర్తలు ఆయన్ని ఘనంగా పూల మాలలు వేసి శాలలు కప్పి సన్మానించారు. రచ్చ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సంఘం నాయకులు తనను ఘనంగా గౌరవించి సన్మానించినారంటే తన భావిజీవితాన్ని సంఘసేవకుడిగా, తన సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. అంతేగాక యాదాద్రి భువనగిరి జిల్లా లోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో గతంలో ఏర్పాటు చేసిన పద్మశాలి నిత్యఅన్నదాన సత్రంలో, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దైవదర్శనం కోసం వచ్చే పద్మశాలి బంధువులు నివసిస్తున్న సత్రంలో ఉండేవారందరికీ రెండు పూటల ఉచిత అన్నదాన కార్యక్రమం ప్రారంభించనున్నామని రచ్చ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా నేత-మోత వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు భువనగిరి శ్రీనివాసర్ నేత మాట్లాడుతూ సంఘ సేవలు గుర్తింపు పొందిన రక్త శ్రీనివాను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం గాక శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నిర్మించిన పద్మశాలి నిత్య అన్నదాన సత్రానికి సేవ చేసేందుకు రెండవసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం అశ్శనీయమని అన్నారు. పద్మశాలీలలో ఐక్యత కోసం పచ్చ శ్రీనివాస్ కృషి చేయడమే గాక సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఆయన కోరారు. ముఖ్య అతిథులుగా అర్బన్ కాలనీ పద్మశాలి సంఘ అధ్యక్షులు శ్రీ అమృతం అంజనేయులు మాట్లాడుతూ రచ్చ శ్రీనువాస్ తన భావి జీవితాన్ని రాజకీయంగా సంఘ సేవకుడిగా సేవ చేస్తూ మరెన్నో అధిరోహించాలని కోరారు. పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మల పాండు, మాట్లాడుతూ సన్మాన గ్రహీత రచ్చ శ్రీనువాస్ మంచి సంఘసేవకులుగా సంఘాలో ప్రభుత్వం పొందారని ఆయన శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో శ్రీనువాస్, లాలు యాదవ్, బెలిదే సత్యానారాయణ, అడ్డగట్ల రంగయ్య, సహదేవ్,తొర్రి సురేష్, ప్రవీణ్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా కలిగించి రాజేష్ వందన సమర్పణ చేశారు.

## ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)..

ఇవ్వాలని టీపీసీసీ చీఫ్ మహేశ్కుమార్గౌడ్కు సూచించారు. అధికారం కోల్పోయిన ప్రతిపక్షం.. అసహనంతో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని సీఎం అన్నారు. పార్టీ నేతలు వాటిని తిప్పికొట్టాలన్నారు. ఇన్చార్జి మంత్రులు వారానికి రెండుసార్లు జిల్లాల్లో పర్యటించాలని సూచించారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్గాంధీ బలమైన ఆలోచన అని, ఆయన ఆలోచన మేరకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే కచ్చితంగా జనాభాను లెక్కించాల్సిందేనన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉత్తమ్కుమార్రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని చెప్పారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ మాయం

(మొదటి పేజీ తరువాయి)..

**ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేయాలి :మండల ప్రజలు**

మాలాంటి పేద ప్రజలకు ఆసరాగా ఉండాల్సిన పథకాన్ని ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాలు కాసులకుకక్కుర్త పడి జేబులు నింపుకోవడంపై పలువురు మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి హాస్పిటల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా హాస్పిటల్స్ లైసెన్స్ రద్దు చేసి తమలాంటి ఎందరో పేద వారికి న్యాయం చేయాలి.

**హాస్పిటల్స్ నిర్వహణకు మార్గదర్శకాలు ఇలా....**

ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటుకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించింది. వైద్యశాఖ నిబంధ నల ప్రకారం ప్రైవేటు ఆస్పత్రి ఏర్పా టుకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇందుకుగాను 5 నుంచి 20 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు రూ.750,అదే 50పడకలపై అయితే రూ.7500, ఇంకా వంద పడకల వరకైతే రూ 10 వేలు 101 నుంచి 200 పడకల ఆస్పత్రికి రూ.15000, 200పడక లకు రూ.35000 డీడీ తీసి కట్టాల్సి ఉ ంటుంది. నిపుణులైన వైద్యులుం డాలి. అన్ని రకాల పరీక్షలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలి.ఎంబీబీఎస్ డాక్టర్ల పేరుతో రిజిస్టర్ చేయాలి. కానీ మేఘ శ్రీ హాస్పిటల్ ఇవేమీ పాటించకుండా దర్జాగా మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరంటూ హాస్పటల్ యదేచ్చగా నడుపుతున్నట్లు తెలుస్తుంది.

## ‘అమృత్’లో అక్రమాలు లేవని తేలితే రాజకీయ సన్యాసం

(మొదటి పేజీ తరువాయి)..

రూ.1.8 లక్షల నష్టమని చెప్పారు.

**పురపాలకశాఖలో లంచావతారాలు..**

కాంగ్రెస్ సర్కారు వచ్చిన 9 నెలల్లోనే పురపాలక శాఖలో లంచావతారాలు చెలరేగుతున్నాయని.. ఫైళ్ల క్లియరెన్స్ నత్తనడకన సాగుతోందని కేటీఆర్ ‘ఎక్స్’ వేదికగా ఆరోపించారు. సీఎం వద్దే ఉన్న మునిసిపల్ శాఖ పరిధిలోని హెచ్ఎండీఏలో భారీగా పేరుకుపోతున్న ఫైళ్లు దేనికి సంకేతమని ప్రశ్నించారు. కారణాల్లేకుండా అధికారు లు ఫైళ్లను తమవద్దే ఎందుకు తొక్కిపెడుతున్నారని నిలదీశారు. దీని వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో ప్రజలకు చెప్పాలన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066